ఎలగందల్ టైమ్స్

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 06 మార్చి 2025 | పేజీలు 7


# బీజేపీకే పట్టం

## ద్వితీయ ప్రాధాన్యతతో విజయం

## మూడో రోజుతో ముగిసిన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

## అంజిరెడ్డిని అభినందించిన బండి సంజయ్

## నిరాశతో విలపించిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

## రాజకీయాల్లో ఉంటానని హరికృష్ణ ప్రకటన



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఊహించిన ఫలితమే వచ్చింది. మొదటి ప్రాధాన్యతకు అనుగుణంగా ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కూడా బీజేపీ వైపే మొగ్గు చూపింది. బీసీ నినాదంతో బరిలో నిలిచి కీలకంగా మారిన ప్రసన్న హరికృష్ణ ఎలిమినేషన్ తర్వాత పోలైన ఓట్ల లెక్కించి చివరకు బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారని ప్రకటించారు. కోటా ప్రకారం 50 శాతానికి పైగా ఓట్లు రానందున ఫలితాన్ని ప్రకటించవద్దంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతికి వినతిపత్రం అందించారు. అయితే నిబంధనల ప్రకారం బరిలో అత్యధిక ఓట్లను కలిగి ఉన్నందున అంజిరెడ్డిని విజేతగా ప్రకటించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం రాత్రి కౌంటింగ్ హాల్ వద్దకు చేరుకొని విజేతగా నిలిచిన అంజిరెడ్డిని అభినందించారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం పెల్లుబుకగా.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం అలుముకున్నది.

2

# అసామాన్యుడు ప్రసన్న హరికృష్ణ

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గట్టి పోటీ

తొలి ప్రయత్నంలోనే సక్సెస్

అన్ని వర్గాల నుంచి ప్రశంసలు

రాజకీయాల్లోనే ఉంటానని ప్రకటన



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి బీఎస్పీ నుంచి పోటీ చేసిన పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ పేరు ఇప్పుడు నాలుగు ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్. కాంగ్రెస్, బీజేపీ నుంచి అంగ, అర్థబలం పుష్కలంగా ఉన్న వారు బరిలో నిలిచినా... ఏ మాత్రం వెరవకుండా డబ్బుల ప్రమేయం లేకుండా తనదైన శైలిలో ప్రచారం చేస్తూ అన్ని వర్గాల మద్దతును కూడగట్టుకొని మూడవ స్థానంలో నిలిచి సంచలనమే సృష్టించారు. సామాన్యుడిగా అడుగుపెట్టి ఆరు నెలలు తిరగక ముందే అసామాన్యుడిగా రాష్ట్ర ప్రజల మదిలో ముద్ర వేసుకోగలిగారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా బోయినపల్లి మండలం గుండన్నపల్లి గ్రామానికి చెందిన ప్రసన్న హరికృష్ణ గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కొనసాగుతూ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిర్ణయం తీసుకున్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీతో ఉన్న సత్సంబంధాల నేపథ్యంలో ఆ పార్టీ అభ్యర్థిత్వం ఆశించారు. అయితే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వం దక్కించుకోవడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు.

2

# పాపం.. నరేందర్ రెడ్డి..

## తొలి ప్రయత్నంలోనే భంగపాటు

## అనూహ్య ఫలితంతో షాక్

## కౌంటింగ్ కేంద్రం వద్దే కన్నీటి పర్యంతం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పరిచయం అక్కర్లేని విద్యాసంస్థ ఆల్ఫోర్స్. స్కూల్, ఇంటర్మీడియేట్ విద్యలో పేరొందిన కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మూడు దశాబ్దాలకు పైగా నిర్వహించిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి అనూహ్యంగా దశాబ్దకాలంగా రాజకీయాల పట్ల ఆసక్తి చూపారు. పలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వచ్చినా తోసిపుచ్చుతూ వచ్చిన నరేందర్ రెడ్డి తొలిసారిగా కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచనకు వచ్చారు. తన సన్నిహితులు, బంధుమిత్రులు, తన వద్ద పని చేసే నాలుగైదు వేల మంది అధ్యాపక సిబ్బంది సహా అన్ని వర్గాలతో సమాలోచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలను కూడా సంప్రదించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరోమారు పోటీ చేసేందుకు ఆసక్తిగా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. గల్లీ లీడర్ నుంచి ఢిల్లీ లీడర్ వరకు ఒప్పించి మెప్పించి టికెట్టును దక్కించుకోగలిగారు. బీజేపీ నుంచి అర్థబలం పుష్కలంగా ఉన్న అంజిరెడ్డి బరిలో నిలువడంతో నరేందర్ రెడ్డి కూడా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారాన్ని కొనసాగించారు. ఓటర్ల మద్దతును కూడగట్టుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. నేతల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రులను కూడా రంగంలోకి దింపి ప్రచారం నిర్వహించారు.



2

# బీజేపీకే పట్టం




- ద్వితీయ ప్రాధాన్యతతో విజయం
- మూడో రోజుతో ముగిసిన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు
- అంజిరెడ్డిని అభినందించిన బండి సంజయ్
- నిరాశతో విలపించిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
- రాజకీయాల్లో ఉంటానని హరికృష్ణ ప్రకటన

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

**ఊహించిన ఫలితమే వచ్చింది. మొదటి ప్రాధాన్యతకు అనుగుణంగా ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కూడా బీజేపీ వైపే మొగ్గు చూపింది. బీసీ నినాదంతో బరిలో నిలిచి కీలకంగా మారిన ప్రసన్న హరికృష్ణ ఎలిమినేషన్ తర్వాత పోలైన ఓట్ల లెక్కించి చివరకు బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారని ప్రకటించారు. కోటా ప్రకారం 50 శాతానికి పైగా ఓట్లు రానందున ఫలితాన్ని ప్రకటించవద్దంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతికి వినతిపత్రం అందించారు. అయితే నిబంధనల ప్రకారం బరిలో అత్యధిక ఓట్లను కలిగి ఉన్నందున అంజిరెడ్డిని విజేతగా ప్రకటించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం రాత్రి కౌంటింగ్ హాల్ వద్దకు చేరుకొని విజేతగా నిలిచిన అంజిరెడ్డిని అభినందించారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం పెల్లుబుకగా.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం అలుముకున్నది.**

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. వరుసగా మూడో రోజు కొనసాగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా ద్వితీయ ప్రాధాన్యత ఓట్లతో అంజిరెడ్డి గెలు పొందారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం రాత్రి ప్రకటించారు. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి ఈ ఎన్నికలో 56 మంది అభ్యర్థులు బరి లో నిలిచారు. మొత్తం 2,52,029 ఓట్లు పోల్ కాగా.. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 75,675 ఓట్లు రాగా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి 70,565 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్‌కు 60,419 ఓట్లు వచ్చాయి. ఎలిమినేషన్ పద్ధతిన 53 మందిని తొలగిస్తూ వారికి పోలైన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను కలిపారు. అయినా కూడా ఫలితం రాకపోవడంతో మూడవ స్థానంలో ఉన్న ప్రసన్న హరికృష్ణను ఎలిమినేట్ చేసి ఆయనకు పోలైన ఓట్లను లెక్కించారు. దీంతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 98,637ఓట్లు వచ్చాయి. బరిలో ఉన్న చివరి ఇద్దరు అభ్యర్థుల్లో అధికంగా ఓట్లు దక్కించుకున్నందున అంజిరెడ్డిని అధికారికంగా ప్రకటించారు.

### ప్రతీ రౌండ్‌లోనూ బీజేపీకే మెజారిటీ..

బుధవారం ఉదయం తిరిగి మొదలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి తన మెజారిటీని కాపాడుకుంటూ వచ్చారు. ఏ రౌండ్ లోనూ బీజేపీకి ఇబ్బంది కలిగించే రీతిలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ దక్కకపోవడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి సహా ముఖ్య నేతలు, మంత్రులందరూ రంగంలోకి దిగి విస్తృతంగా ప్రచారం చేసినా కూడా ఫలితం లేకుండాపోయింది. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ గెలుపొందే అవకాశం ఉంటుందని అంచనా వేయగా... అనూహ్యంగా బీజేపీ రెండో ఎమ్మెల్సీని కూడా కైవసం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి షాక్ నిచ్చింది. మూడు రోజుల పాటు కొనసాగిన లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ ఏ దశలోనూ ప్రతిఘటించలేక చేతులెత్తేసింది.

### సత్తా చాటలేకపోయిన ఇండిపెండెంట్లు..

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని ఆశిస్తూ 56 మంది నామినేషన్లు దాఖలు చేశారు. పలువురు అభ్యర్థులు ప్రధాన అభ్యర్థులకు దీటుగా ప్రచారం కొనసాగించారు. తమ సత్తా చాటుతామనే ధీమాను కనబరుస్తూ వచ్చారు. అయితే ఫలితాల వెల్లడి వారి అంచనాలను తారుమారు చేసింది. అంచనాల్లో కనీసం పదో వంతు కూడా ఓట్లు రాబట్టుకోలేకపోవడం గమనార్హం. ఓటు వేసిన గ్రాడ్యుయేట్లు విజయావకాశాలు మెండగా ఉన్న మొదటి ముగ్గురి వైపే అధికంగా మొగ్గు చూపారని తెలుస్తోంది. న్యాయవాదులు, డాక్టర్లు, రాజకీయ నాయకులు, విద్యాసంస్థల అధిపతులు కూడా ఎన్నికల బరిలో నిలిచినా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు దరిదాపులో కూడా ఎవరూ చేరుకోలేకపోయారు.

# అసామాన్యుడు ప్రసన్న హరికృష్ణ

- తొలి ప్రయత్నంలోనే సక్సెస్
- రాజకీయాల్లోనే ఉంటానని ప్రకటన

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి బీఎస్పీ నుంచి పోటీ చేసిన పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ పేరు ఇప్పుడు నాలుగు ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్. కాంగ్రెస్, బీజేపీ నుంచి అంగ, అర్థబలం పుష్కలంగా ఉన్న వారు బరిలో నిలిచినా... ఏ మాత్రం వెరవకుండా డబ్బుల ప్రమేయం లేకుండా తనదైన శైలిలో ప్రచారం చేస్తూ అన్ని వర్గాల మద్దతును కూడగట్టుకొని మూడవ స్థానంలో నిలిచి సంచలనమే సృష్టించారు. సామాన్యుడిగా అడుగుపెట్టి ఆరు నెలలు తిరగకముందే అసామాన్యుడిగా రాష్ట్ర ప్రజల మదిలో ముద్ర వేసుకోగలిగారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా బోయినప ల్లి మండలం గుండన్నపల్లి గ్రామానికి చెందిన ప్రసన్న హరికృష్ణ గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కొనసాగుతూ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిర్ణయం తీసుకున్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీతో ఉన్న సత్సంబంధాల నేపథ్యంలో ఆ పార్టీ అభ్యర్థిత్వం ఆశించారు. అయితే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వం దక్కించుకోవడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు.

### కాంగ్రెస్ నేతలు బుజ్జగించినా..

విన్నర్ పబ్లికేషన్స్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితులైన ప్రసన్న హరికృష్ణ నిరుద్యోగులు, ఉద్యోగ వర్గాలతో సత్సంబంధాలు ఉన్నాయి. గ్రూప్స్ కు ప్రిపేరయ్యే అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం ద్వారా లక్షలాది మంది యువకులకు చేరువయ్యారు. అదేసమయంలో నాలుగు ఉమ్మడి జిల్లాల్లో తనకంటూ ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసుకొని వ్యూహాత్మకంగా అడుగు పెట్టారు. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదులో తనదైన శైలిలో వ్యవహరించి భారీగా నమోదు చేసుకోగలిగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై గట్టి ఆశలు పెట్టుకొని భంగపడిన హరికృష్ణను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు బుజ్జగించే ప్రయత్నం చేశారు. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేయాలని కోరారని కూడా ప్రచారం జరిగింది. ఓడిపోయినా కూడా తగిన ప్రాధాన్యత కల్పిస్తామంటూ కాంగ్రెస్ ముఖ్య నేతల నుంచి హామీ ఇచ్చారంటూ ప్రచారం జరిగినా హరికృష్ణ మాత్రం ఇండిపెండెంట్ గా బరిలో నిలిచేందుకే మొగ్గు చూపారు. అయితే బ్యాలెట్ పత్రంలో ముందువరుసలో తన పేరు ఉండటం కోసం బీఎస్పీ బీ ఫాం ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. అయితే అందరి అంచనాలు తలక్రిందులు చేస్తూ హరికృష్ణ భారీగా ఓట్లను రాబట్టుకోవడంతో ఇప్పుడు రాష్ట్రంలోనే సంచలనంగా మారారు.

### రాజకీయాల్లోనే కొనసాగుతా..:హరికృష్ణ

మూడవ స్థానంలో నిలిచి ఓటమి పాలైన తర్వాత ప్రసన్నహరికృష్ణ మీడియా ముందుకు వచ్చారు. తన గెలుపు కోసం ఏడు నెలలుగా కుటుంబాలకు దూరమై తిండి తిప్పలు లేకుండా పని చేసిన తన టీంకు ఆయన కృతజతలు తెలిపారు. వారి సహకారాన్ని జీవితాంతం మరిచిపోలేనన్నారు. క్యాడర్ లేకుండా.. ఏ పార్టీ సపోర్టు లేకుండా ఒంటరిగా పోటీలో నిలిచి 60వేల పైచిలుకు ఓట్లు వచ్చాయంటే కేవలం తన టీం సహకారమేనన్నారు. తాను ఒక్కడు కాదని నిరూపించే ప్రయత్నానికి సహకరించారన్నారు. తనకు సహకరించిన వారికి భవిష్యత్ లో ఏ సమస్య ఉన్నావెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు. తనకు ఓటేసిన ప్రతీ ఓటరుకు ఆయన కృతజతలు తెలిపారు. ప్రస్తుత రాజకీయాలు డబ్బులమయం అయినా కూడా ఒక్క రూపాయి పంచకుండా ఓటు కోసం ఓటరుకు ఒక రూపాయి ఇవ్వకుండా .... సభలు, సమావేశాల నిర్వహణకు ఖర్చుల కింద కూడా రూపాయి పంచకుండానే వందలాది సభలు, సమావేశాలు నిర్వహించగలిగానని ఆయన గుర్తు చేశారు. అందరి సహకారంతోనే 60 వేల పైచిలుకు ఓట్లు రాబట్టానన్నారు. డబ్బులు లేని రాజకీయాలు సమాజానికి అవసరమని భావించడం వల్లే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ బూత్ ల వద్ద వేయి నుంచి మూడు వేల రూపాయల వరకు జేబులో పెట్టి ఓట్లు వేయించుకున్నారని ఆయన ఆరోపించారు. అనేక ప్రలోభాలకు గురి చేశారన్నారు. భవిష్యత్ లో ఇటువంటి రాజకీయాలకు స్వస్తి చెప్పడానికి తాను ముందుంటానన్నారు. నిరుద్యోగ సమాజానికి.. ఉద్యోగ సమాజానికి ఏ సమస్య వచ్చినా ముందుండి కొట్లాడుతానని హరికృష్ణ హామీ ఇచ్చారు. బీఎస్పీ కార్యకర్తలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# పాపం.. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..

- తొలి ప్రయత్నంలోనే భంగపాటు
- అనూహ్య ఫలితంతో షాక్
- కౌంటింగ్ కేంద్రం వద్దే కన్నీటి పర్యంతం

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)



ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పరిచయం అక్కర్లేని విద్యాసంస్థ ఆల్ఫోర్స్. స్కూల్, ఇంటర్మీడియేట్ విద్యలో పేరొందిన కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మూడు దశాబ్దాలకు పైగా నిర్వహించిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి అనూహ్యంగా దశాబ్దకాలంగా రాజకీయాల పట్ల ఆసక్తి చూపారు. పలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వచ్చినా తోసిపుచ్చుతూ వచ్చిన నరేందర్ రెడ్డి తొలిసారిగా కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచనకు వచ్చారు. తన సన్నిహితులు, బంధుమిత్రులు, తన వద్ద పని చేసే నాలుగైదు వేల మంది అధ్యాపక సిబ్బంది సహా అన్ని వర్గాలతో సమాలోచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలను కూడా సంప్రదించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరోమారు పోటీ చేసేందుకు ఆసక్తిగా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. గల్లీ లీడర్ నుంచి ఢిల్లీ లీడర్ వరకు ఒప్పించి మెప్పించి టికెట్టును దక్కించుకోగలిగారు. బీజేపీ నుంచి అర్ధబలం పుష్కలంగా ఉన్న అంజిరెడ్డి బరిలో నిలువడంతో నరేందర్ రెడ్డి కూడా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారాన్ని కొనసాగించారు. ఓటర్ల మద్దతును కూడగట్టుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. నేతల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రులను కూడా రంగంలోకి దింపి ప్రచారం నిర్వహించారు. తన విజయం ఖాయమనే ధీమాను కనబరుస్తూ వచ్చారు. ప్రచారానికి ఎక్కడా కూడా వెనక్కి తగ్గకుండా ధీటైన ప్రచారం కొనసాగించారు. తన బంధుమిత్రులందరినీ.. సామాజికవర్గ నేతలందరినీ కూడా రంగంలోకి దింపారు. తన విజయానికి అవసరమైన కార్యక్రమాలు చేపడుతూ ఏ ఒక్క వర్గాన్ని కూడా విడిచిపెట్టకుండా సంప్రదింపులు జరుపుతూ వాతావరణాన్ని తనకు అనుకూలంగా మలుచుకుంటూ వచ్చారు. పోలింగ్ జరిగిన తర్వాత కూడా విజయం తనదేనని.. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే బయటపడతానంటూ బలంగా నమ్ముతూ తన సన్నిహితులకు కూడా అదే సమాచారం అందిస్తూ వచ్చారు. తీరా ఓట్ల లెక్కింపు మొదలైన తర్వాత నరేందర్ రెడ్డి షాక్‌కు గురయ్యారు. ప్రతీ రౌండ్‌లోనూ తనకు వ్యతిరేకంగా.. బీజేపీకి అనుకూలంగా ఫలితం వస్తుండటంతో ఖంగుతిన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఎవరికీ మెజారిటీ రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తనకే మెజారిటీని అందిస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. తీరా లెక్కింపు పూర్తయ్యే సరికి బీజేపీ అభ్యర్థి ముందంజలో ఉండటంతో షాక్ కు గురయ్యారు. ఊహించని ఫలితాన్ని తట్టుకోలేక కౌంటింగ్ కేంద్రం వద్దనే నరేందర్ రెడ్డి కన్నీటి పర్యంతమై విలపించిన తీరు పలువురిని కలిచివేసింది. గురువారం మీడియా ముందుకు వస్తానని.. ఫలితంపై ఇప్పుడేమీ మాట్లాడలేకపోతున్నానని ఆవేదనతో కేంద్రం నుంచి నిష్క్రమించారు.

# ఎమ్మెల్సీ 'ఛాంపియన్ ట్రోఫీ' బీజేపీదే



- ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు గుణపాఠమిది
- హిందూ సమాజమంతా కాంగ్రెస్‌కు ఇచ్చిన "రంజాన్" గిఫ్ట్ ఈ తీర్పు
- బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....
- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుతో అంబురాన్నింటిన సంబురాలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ : తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల 'ఛాంపియన్ ట్రోఫీ"లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చార ని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు.కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఏమన్నారంటే..బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెబుతున్నా. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేల తోపాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాళ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించాం. నరేంద్రమోదీ నీతి, నిజాయితీ పాలనను, తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులను గుర్తించడంతోపాటు కార్యకర్తలు చేసిన పోరాటాల ను గుర్తు చేసుకుని అద్భుతమైన విజయాన్ని అందిం చినందుకు చాలా సంతోషంగా ఉంది. మా కార్యకర్త లు టీచర్లు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశాం. లాఠీదెబ్బలను, జైలుకు వెళ్లిన సంఘటలను గుర్తు చేసినం. మోదీ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. అవన్నీ గుర్తు చేసినం. మా పక్షాన నిలబడ్డందుకు అనందంగా ఉంది.మొన్న ఛాంపియన్ ట్రోఫిలో ఇండియా గెలిచింది. ఆరోజు, ఈరోజు అదే చెప్పిన. మాది ఇండియా టీం. విజయం సాధించి తీరుతామని చెప్పినం. వాళ్లు డబ్బు సంచులు పంచారు. మేం ఓటర్లను నమ్ముకున్నాం. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎం లను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారు.బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ ఎస్ కుట్రలు చేసినా, డబ్బు సంచులను పంచినా ఓటుకు రూ.5 వేల చొప్పున పంచినా వారి కుట్రలు ఫలించలేదు. మేం నయాపైసా ఖర్చు చేయలేదు. మా కార్యకర్తలే ఇంటింటికీ తిరిగారు. వారి కష్టం, మోదీ పాలన, అమ్మవారి దయవల్లే ఈరోజే మాకు అను కూలంగా తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చెంప చెళ్లమన్పించారు. వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో... అవన్నీ గమనించిన ప్రజలు ఆ అభ్యర్ధిని 3వ స్థానానికి పరిమితం చేశారు.మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచిలా కన్పించింది. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా విజయ పరంపర బీజేపీదే. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ గెలుపు బీజేపీదే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనరు. మా పోరాటాలు, జైళ్లు, తిన్న లాఠీదెబ్బలను గుర్తు చేసు కున్నరు. మా కార్యకర్తల తలలు పగిలి రక్తం చిందించిన సంఘటనలను, త్యాగాలను గుర్తు



చేసుకుని ఓటరు మహాశయులు ఓటేసి ఆశీర్వదించారు. వారి నమ్మకాన్ని నిలబెడతాం. వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలి. అట్లాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలి. ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇవ్వాలి. అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలి. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వీరితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి.

### డబ్బుల పంపిణీపై అడిగిన ప్రశ్నకు...

బీజేపీ ఎక్కడైనా పైసలు పంచిందా.. మీరే చెప్పండి. కొందరు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా విచ్చలవిడిగా డబ్బులు పంచారు. ఓటుకు రూ.5 వేల దాకా యూపీఐ ద్వారా పంపిణీ చేశారు. అవన్నీ బయటకు తీస్తాం. అడ్డగోలుగా సంపాదించిన సొమ్మును పంచి ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలుద్దామనుకున్నరు. ఎవరినీ వదిలిపెట్టబోం. రాజకీయాలను కలుషితం చేసే వాళ్లను వదిలిపెట్టబోం. తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ వాటా అధికం. అట్లాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీసీ సమాజం, హిందూ సమాజం ఓట్లేసి గెలిపించిం ది. ఒక వర్గానికి కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ పార్టీ యావత్ హిందూ సమాజం ఈ తీర్పు ద్వారా "రంజాన్" గిఫ్ట్ ఇచ్చింది. పండుగ చేసుకోమని చెప్పిం ది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని, బండి సంజయ్ ను ఓడించేందుకు ముస్లిం సంఘాలన్నీ ఏకమై 'బండి సంజయ్ కు గుణపాఠం చెబుదాం.

అందరూ ఏకమై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ కు ఓటేయాలని పిలుపినిచ్చింది. చివరకు ఏమైంది? వాళ్లంతా ఒకటైతే... హిందూ సమాజం కూడా ఏకమై బీజేపీ పక్షాన నిలిచింది.





# వేస్టు టూ వండర్ పార్కు అభివృద్ధి

- మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్





**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** డిల్లీ, హైదరాబాద్ తరహాలో వ్యర్థాలతో వేస్టు టూ వండర్ పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నగర సుందరీకరణ నేపథ్యంలో బుధవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అధికారులతొ కలిసి నగరంలో పర్యటించారు. నగరంలోని అల్కపురి పార్కు, శ్రీనగర్ పార్కుతొ పాటు నగరపాలక సంస్థ పలు పార్కు స్థలలాను సందర్శించి... వేస్టు వండర్ పార్కు అభివృద్ధి కోసం స్థల పరిశీలన చేశారు. చెడిపోయిన వస్తువుల వ్యర్థాలతో పార్కును అభివృద్ధి చేయాలనే ఆలోచనలో భాగంగా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. వేస్టు టూ వండర్ పార్కు అభివృద్ధి కోసం స్థలం ఎంపిక చేసి... ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలోని బొమ్మకల్ ఫ్లై ఓవర్ వంతనెను సందర్శించి... అందమైన చిత్రాలు, బొమ్మలతో వాల్ పేయింట్ చేసేందుకు చర్యలు తీస్కోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... చెడిపోయిన వివిధ రకాల వస్తువుల వ్యర్థాలతో " వేస్టు టూ వండర్ " పార్కును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్కు సుందరీకరణ కు సంబంధించి పలు పార్కులు, పార్కు స్థలాన్ని సందర్శించామని తెలిపారు. త్వరలోనే పార్కులను ఎంపిక చేసి వేస్టు టూ వండర్ పార్కు ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వేస్టు టూ వండర్ పార్కులో అరుదైన జంతువులు, పక్షులు, రకరకాల శిల్పాలు, ప్రాముఖ్యతను తెలియజేసే వివిధ రకాల ఆకృతులను వ్యర్థాలతో ఏర్పాటు చేసి పార్కును ఆహ్లాదంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. త్వరలోనే పార్కు ఏర్పాటుకు సంబంధించి చర్యలు తీస్కోని... ప్రజలకు వేస్టు టూ వండర్ పార్కును అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అంతే కాకుండా బొమ్మకల్ ఫ్లైఓవర్ వంతెనకు అందమైన చిత్రాలు, బొమ్మలతో వాల్ పేయింటింగ్ చేసేందుకు అధికారులు ఆదేశించినట్లు తెలిపారు.



## మృతదేహాన్ని తెప్పించండి..

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** బతుకు దెరువు కోసం గల్ఫ్ వెళ్లి మృతి చెందిన కరీంనగర్ వాసి లింగంపల్లి మొండయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించాలని కోరుతూ తన కుటుంబ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి మొండయ్య కొన్ని సంవత్సరాల క్రితం గల్ఫ్ కు వెళ్లి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల అనుకోకుండా మృతి చెందడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చే ఆర్థిక స్తోమత లేదని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారి వెంట సొల్లు అజయ్ వర్మ రమేష్ లింగంపల్లి శ్రీకాంత్ ఉప్పరపల్లి శ్రీనివాస్ గ్రామస్తులు ఉన్నారు.

## శారీరకంగా మానసికంగా బలంగా ఉండాలి



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** ప్రతి మహిళ శారీరకంగా మానసికంగా బలంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. బుధవారం నగరంలోని పాఠశాలలలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. బయట దొరికే జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని నాణ్యమైన ఆహారం తీసుకుంటే శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని తెలిపారు. శైలజ, హెడ్ మాస్టర్ ఉమా, సతీష్ అంగన్వాడీ టీచర్ లు హాజరు అయ్యారు











# వింధ్యావాలీలో ఘనంగా ఫేర్‌వెల్ డే

- ము- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :** జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో ఎస్సురెన్జ్ 2025 పేరుతో బుధవారం సాయంత్రం నిర్వహించిన పతొ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాశ్ రావు, వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. ఆటపాటలతో సందడి సందడిగా కార్యక్రమం సాగింది. పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు పాఠశాలలో తీపి గుర్తుగా మెమొంటోలను ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# సి.వి రామన్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ డే

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని సర్ సి.వి రామన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక ఎదుగుదలకు ఆటలు, మానసిక ఆనందానికి సాంస్కృతిక కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నప్పుడే విజయతీ రాలకు చేరుకుంటారని అన్నారు హుస్నాబాద్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య మాట్లాడుతూ గొప్ప శాస్త్రవేత్త నోబెల్ గ్రహీత అయిన సి.వి రామన్ పేరు మీద నడుస్తున్న ఈ పాఠశాల మిగతా పాఠశాలలతో పోల్చినప్పుడు అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుంటారని అన్నారు. విద్యా, వైజ్ఞానిక ,స్పోర్ట్స్ సాంస్కృతిక ఇలాంటి అనేక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరచడం గొప్ప విషయ మన్నారు. ఈ విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని అన్నారు. అన్ని దానాలలో కెల్లా విద్యాదానం గొప్పదని అలాంటి ఉపాధ్యాయులు విద్యను అందించడం అదృష్టం అని అన్నారు. ఈ




కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఉపన్యాసకులు బి వెంకయ్య మాట్లాడుతూ. సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు శారీరకంగా ఎదగాలంటే చక్కటి క్రమశిక్షణ అలవడాలంటే,శారీరక దృఢత్వం పొందాలంటే ఆటల్లో తప్పనిసరిగా పాల్గొనాలని, విద్యార్థి తన ప్రతిభను ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచిస్తూ దానిని ఆచరణాత్మకంగా మొదలుపెట్టినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుతారన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ గిరిజన సంస్కృతిక గుస్సాడి నృత్యం ప్రదర్శించడం అభినందనీయం అన్నారు.



## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** ఫిబ్రవరి 19న కరీంనగర్ మున్సిపాల్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న రొడ్డ యాదగిరిపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షులు బెజ్జంకి అనిల్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాదిగ ఉద్యోగులపై కక్ష సాధింపులు జరుగుతున్నవి అనడానికి ఇటీవల జరిగిన సంఘటన నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒక దళిత మాజీ కార్పొరేటర్ మున్సిపాల్ ఉద్యోగి పై దురషుగా ప్రవర్తించాడని అతన్ని అరస్ట్ చేయాలనీ ఉద్యోగస్తులు అందరూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసారు కానీ అదే మాదిగ సామజిక వర్గానికి చెందిన ఉద్యోగుపై దాడి జరిగితే ఉద్యోగస్థులు మౌనంగా ఉండటం కులావివక్షగానే కనబడు తుంది అన్నారు. దండు అంజయ్య మాదిగ, చెంచాల నవీన్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి నలిగంటి మల్లేశ్వరి మాదిగ, దండు వరలక్ష్మి మాదిగ, కొమ్ముల రాజమల్లు మాదిగ, సోదిమేళ్ల వాణి మాదిగ, ఓదెల శంకర్ మాదిగ, బుద్దుల రమేష్ మాస్టిన్ పాల్గొన్నారు.

## ఉచితంగా పుస్తే మట్టెలు అందజేత



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ వివాహం కొరకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా పుస్తె, మట్టెలు అందజేశారు. కార్యక్రమంలో జగదీష్, రజిత, నాగభూషణం సంతోష్, తిరుపతి ప్రభాకర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలపై అవగాహన కల్పించాలి



**గంగాధర, ఎలగందల్ టైమ్స్ :** తపాల శాఖ అందించే సేవలు, స్కీమ్‌లపై ప్రజలకు మరింత అవగాహన కల్పించా లని తపాలా శాఖ కరీంనగర్ నార్త్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. పోస్టల్ పథకాలపై ప్రజల్లోకి తీసుకెల్లి అవగాహన కల్పిస్తే గ్రామీణ పోస్టాఫీసులకు మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. బుధవారం గంగాధర మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గంగాధర, కొత్తపల్లి, రామడుగు, బోయినపల్లి సబ్ పోస్టాఫీసుల పరిధిలోని గ్రామాల బ్రాంచ్ పోస్టుమాస్టర్లతో సమావేశం జరిగింది. మెయిల్ ఓవర్ సీర్ దాది మల్లేశం, గ్రామాల బ్రాంచ్ పోస్టు మాస్టర్లు, అసిస్టెంట్ పోస్టు మాస్టర్లు పాల్గొన్నారు.

## కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులు..



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన శ్రీపాదరావు మెమోరియల్ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక రజ్వీచమన్ లోని ఇక్రా జేమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. ఎండీ దానీష్ మొహీయొద్దీన్ గోల్డ్ మెడల్ 2, సిరాజోద్దిన్, గోల్డ్ మెడల్, షహజాద్ సిల్వర్ మెడల్, షహీరోజ్ అజ్ఫర్, గోల్డ్ మెడల్, అలీసిరాజ్, గోల్డ్ ,సిల్వర్ మెడల్, ఆరీషా బ్రాంజ్ మెడల్, జువేరియా గోల్డ్, బ్రాంజ్ మెడల్ అబ్దుల్లా జాబ్రీ, గోల్డ్, బ్రాంజ్ మెడల్, అరహమొద్దిన్ గోల్డ్ మెడల్, అనాస్ గోల్డ్, బ్రాంజ్ మెడల్, జహైద్ షరీఫ్, గోల్డ్, బ్రాంజ్ మెడల్, ఖాజా రహీంమొద్దిన్, గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు అరుణ్ పాల్గొన్నారు.


## ప్రభుత్వ భూములను బీసీ హాస్టళ్లకు కేటాయించాలి



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్ :** ప్రభుత్వ భూముల ను అమ్మరాదని ప్రభుత్వ భూములను బీసీ కాలేజ్ హాస్టల్స్, బీసీ గురుకుల పాఠశాలల కు కేటాయించాలని బుధవారం సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృ ష్ణయ్య మెమోరాడం అందజేశారు. సచివాలయం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు సొంత హాస్టల్ భవనాలు లేక చాలా ఇబ్బంది గురవుతున్నారు కాబట్టి ప్రభుత్వ భూములను హాస్టళ్లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరుకుల రాజేందర్ ర్యాగ రమేష్ పగిళ్ల సతీష్ బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తరాలు పంపిణీ చేసేదెన్నడో ?

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్ :** చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలో గత 20 రోజులుగా ఉత్తరాలు పంచడం లేదు. ఈ విషయాన్ని హుస్నాబాద్ పోస్ట్ ఆఫీస్ వారి దృష్టికి తీసుకెళ్లినా కూడా వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఎవరికైనా ముఖ్యమైన వార్తలు అందాల్సి ఉంటే ఏదైనా ఉద్యోగానికి సంబంధించిన విషయం ఐతే ఎలా అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు .ఇది ఇలా ఉంటే బోయిని సంపత్ అనే వ్యక్తి తన దూరవిద్య చదువుకి సంబంధించి పుస్తకాలు యూనివర్సిటీ వాళ్ళు పోస్ట్ లో పంపిన కూడా ఆ పుస్తకాలు అతడికి అందించకుండా పోస్ట్ మ్యాన్ నిర్లక్ష్యం చేశారు. సదరు వ్యక్తి తనకు వచ్చిన పోస్ట్ ట్రాక్ ఆధారంగా వెళ్లి ఇంటికి అడిగితేనే ఆ పుస్తకాలు ఇచ్చాడు కానీ ఇంటికి తీసుకొచ్చి ఇవ్వలేదని ఆ వ్యక్తి వాపోయాడు. ఇది ఇలా వుండగా సాగర్ అనే యువకుడు ఒక స్కూల్ పై సమాచార హక్కు వివరణ కోరగా సంబంధిత స్కూల్ వాళ్ళు వివరాలు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించారు. కానీ గ్రామ పోస్ట్ మ్యాన్ మాత్రం ఆ పోస్ట్ ఉత్తరాన్ని ఇప్పటి వరకు సంబంధిత వ్యక్తి కి అందించకపోవడం పోస్ట్ మ్యాన్ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఒక వేళ ఎవరికైనా అత్యవసర సమాచారం పోస్ట్ ద్వారా వస్తే అది కూడా సంబంధిత వ్యక్తులకు ఇవ్వక పోతే ఎలా ఒక వేల ఇంటర్వ్యూ, ఉద్యోగాలు, యోగక్షేమాలు ఇలా ఎన్నో విషయాలు పోస్ట్ ద్వారా వస్తాయి కానీ పోస్ట్ మ్యాన్ ఇక నిర్లక్షం చేయడం వల్ల చాలా మంది నష్టపోయే ప్రమాదం ఉంది .ఇది ఇలా ఉంటే మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లో కొందరు అభ్యర్థులకు ఓటు కోసం డబ్బులు పోస్ట్ ద్వారా పంపంచినట్టు సమాచారం...? కానీ గత కొన్ని రోజులుగా నవాబుపేట్ పోస్ట్ మ్యాన్ ఉత్తరాలు పంచకపోవడం సమాచారం అందడంలో జాప్యం చేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




Prologed
Cough
Can be a sign of serious lung diseases
Consult our Pulmonologist for Your Lung Diseases
For Appointments 9985 104 108
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
Behind Civil Hospital, Karimnagar



హార్థిక శుభాకాంక్షలు
మిత్రుడు, స్నేహశీలి, మృదుస్వభావి
శ్రీ ఆకుల రమేష్ పటేల్ గారు
రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ నియమితులైన
శుభసందర్భంగా వారికి ఇవే మా శుభాకాంక్షలు.
వారి నియమకానికి సహకరించిన
శ్రీ కొండ దేవయ్య గారికి
రాష్ట్ర మున్నూరు కాపు సంఘు నాయకులకు హృదయపూర్వక
శుభాకాంక్షలు
ఆకుల రమేష్ పటేల్
Ex. కౌన్సిలర్
ఆర్గనైజింగ్ సెక్రెటరీ
బొమ్మరాతి రామచంద్రం
అధ్యక్షులు,కాపువాడ సంఘం
ఆకుల యాదయ్య
ప్రధాన కార్యదర్శి ,కాపువాడ సంఘం
తిరుమని రాజేశం
ఉపాధ్యక్షులు ,కాపువాడ సంఘం
కళ్యాడపు ఆగయ్య
టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్, కరీంనగర్